PRGI NO: TGTEL/25/A2356

# మేకార్తి దినపత్రిక

శుక్రవారం 24-10-2025 | పేజీలు : 5 | వెల రు : 4/- | సంపుటి : 1 సంచిక :49 | WWW.MEKARTHI DINAPATRIKA.COM

జర్నలిస్టులకు ఆహ్వానం
నూతనంగా ప్రారంభించిన మేకార్తి దినపత్రిక పత్రికలో
అన్ని జిల్లాలలో స్టాఫర్లుగా,మండలాల్లో విలేకర్లుగా పనిచేయుటకు
జర్నలిస్టులు కావలెను
సంప్రదించాల్సిన నెంబర్స్
9014726022,6302041083

# మలేసియాలో మోదీ- ట్రంప్ భేటీ లేదు



**మలేసియా రాజధాని కౌలాలంపూర్‌లో అక్టోబరు 26 నుంచి 28 వరకు ఆసియాన్ సదస్సు జరగనుంది.**

అయితే, ఈ సదస్సుకు భారత ప్రధాని నరేంద్ర మోదీ హాజరు కావడం లేదు. దీంతో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, మోదీల మధ్య భేటీ లేనట్లే.
షెడ్యూల్ సమస్యల వల్లే మోదీ ఇందులో పాల్గొనలేకపోతున్నట్లు తెలుస్తోంది. దీంతో మోదీకి బదులుగా విదేశాంగ మంత్రి జైశంకర్ భారత్‌కు ప్రాతినిధ్యం వహిస్తారని అధికారిక వర్గాలు తెలిపాయి. ఈ విషయాన్ని ప్రధాని మోదీ తాజాగా ధ్రువీకరించారు. మలేసియా ప్రధాని అన్వర్ ఇబ్రహీంతో ఫోన్‌లో మాట్లాడినట్లు ఆయన ఎక్స్ వేదికగా తెలిపారు. అక్కడ జరగనున్న ఆసియాన్ సదస్సుల్లో వర్చువల్‌గా పాల్గొననున్నట్లు వెల్లడించారు. ఈ సదస్సు విజయవంతం కావాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. పేజి 2లో

## మహాగఠ్‌బంధన్ సీఎం అభ్యర్థిగా తేజస్వీ యాదవ్



బిహార్‌లో అసెంబ్లీ ఎన్నికల తేదీ దగ్గరపడుతోన్న వేళ.. మహాగఠ్ బంధన్ కూటమి ముఖ్యమంత్రి అభ్యర్థిపై ఏకాభిప్రాయం కుదిరింది. తేజస్వీ యాదవ్ వైపే భాగస్వామ్య పార్టీలు మొగ్గుచూపాయి . ఆయన నాయకత్వంలో ముందుకు వెళ్లేందుకు అంగీకరించాయి. పేజి 2లో

## సేల్స్‌మ్యాన్ నుంచి డిప్యూటీ సీఎం అభ్యర్థిగా.. ఎవరీ 'వీఐపీ' సహానీ?



బిహార్‌లో సీట్ల సర్దుబాటుపై మల్లగుల్లాలు పడిన విపక్ష ఇండియా కూటమి ఎట్టకేలకు ఓ నిర్ణయానికి వచ్చింది. సీఎం, డిప్యూటీ సీఎం అభ్యర్థులనూ ప్రకటించింది. ఈ క్రమంలో వెనుకబడిన వర్గానికి చెందిన ఓ యువ నేతను డిప్యూటీ సీఎం అభ్యర్థిగా ప్రకటించి ఆ సామాజిక వర్గాన్ని తమవైపు తిప్పుకునే ప్రయత్నం చేసింది. పేజి 2లో

# స్థానిక ఎన్నికల్లో పోటీకి ఇద్దరు పిల్లల నిబంధన ఎత్తివేత..

## తెలంగాణ కేబినెట్ నిర్ణయం



హైదరాబాద్: స్థానిక ఎన్నికల్లో పోటీ చేసేందుకు ప్రస్తుతం అమల్లో ఉన్న ఇద్దరు పిల్లల నిబంధనను ఎత్తివేసేందుకు తెలంగాణ కేబినెట్ ఆమోదం తెలిపింది. అందుకు వీలుగా తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం 2018లో సెక్షన్ 21(3)ని తొలగించాలని మంత్రివర్గం నిర్ణయించింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన సచివాలయంలో సమావేశమైన మంత్రివర్గం పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. ఆర్డినెన్స్ ద్వారా పంచాయతీరాజ్, పురపాలక చట్టాల సవరణ చేయనున్నారు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ పునరుద్ధరణపై మంత్రివర్గంలో చర్చించి నిర్ణయం తీసుకున్నట్టు సమాచారం.



# అమరావతిలో జనవరి నుంచి క్వాంటం కంప్యూటింగ్ సేవలు: సీఎం చంద్రబాబు



క్వాంటం కంప్యూటర్

**యూఏఈ పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు అబుదాబీలో వివిధ ప్రతినిధులతో సమావేశమయ్యారు.**

- **అబుదాబీ ఛాంబర్ ఛైర్మన్ అహ్మాద్ జాసిమ్ అల్ జాబీ, జీ 42 సీఈవో మాన్సూరీతో భేటీ అయ్యారు.**
- **ఆంధ్రప్రదేశ్ 'ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' నుంచి 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' దిశగా పయనిస్తోందని వివరించారు.**
- **రాజధాని అమరావతిలో క్వాంటం కంప్యూటింగ్ సేవలు జనవరి నుంచి అందుబాటులోకి వస్తాయని తెలిపారు.**



యూఏఈ పర్యటనలో భాగంగా రెండో రోజు అబుదాబీలో ముఖ్యమంత్రి చంద్రబాబు.. అబుదాబీ ఛాంబర్ ఛైర్మన్ అహ్మాద్ జాసిమ్ అల్ జాబీ, జీ 42 సీఈవో మాన్సూరీతో సమావేశమయ్యారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ నుంచి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ దిశగా ఏపీ పయనిస్తోందని చెప్పారు.రాజధాని అమరావతిలో క్వాంటం కంప్యూటింగ్ సేవలు జనవరి నుంచి అందుబాటులోకి వస్తాయన్న సీఎం.. అమరావతి కొత్త అవకాశాలకు, ఇన్నోవేషన్‌కు కేంద్రంగా ఉంటుందని వివరించారు. విశాఖలో నవంబర్ 14, 15 తేదీల్లో జరిగే భాగస్వామ్య సదస్సుకు రావాలని ఆహ్వానించారు. రాష్ట్రంలో త్వరలో పర్యటిస్తామని, పెట్టుబడులపై ఆలోచన చేస్తామని ప్రతినిధులు చెప్పారు. అబుదాబి నేషనల్ ఆయిల్ కంపెనీ ప్రతినిధులతోనూ సీఎం భేటీ అయ్యారు. భారతదేశంలో తమ వ్యాపారాన్ని విస్తరించేందుకు ఏడీఎన్ఓసీ ఆసక్తి చూపింది. ఆంధ్రప్రదేశ్‌లో ఇంధన రంగంలో ఉన్న పెట్టుబడి అవకాశాలను సీఎం వివరించారు. దక్షిణాసియాకు చేరువగా సుదీర్ఘ తీర ప్రాంతం కలిగిన వ్యూహాత్మక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని తెలిపారు. పెట్రో కెమికల్ కంపెనీలు కార్యకలాపాలు నిర్వహించేందుకు అవకాశం ఉందని వివరించారు. అబుదాబీలోని పారిశ్రామిక వేత్తలతో ముఖ్యమంత్రి బృందం నెట్‌వర్క్ లంచ్‌లో పాల్గొంది.

## నవంబర్ 1 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా ప్రాంతీయ అభివృద్ధి కార్యాలయాలు: పవన్ కల్యాణ్



అమరావతి: స్థానిక సంస్థలను బలోపేతం చేస్తూ పాలనాపరమైన సంస్కరణలు తీసుకొచ్చినట్లు ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తెలిపారు. పంచాయతీరాజ్ శాఖ ఉన్నతాధికారులతో గురువారం ఆయన సమావేశమయ్యారు. నవంబర్ 1 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా ప్రాంతీయ అభివృద్ధి కార్యాలయాలు ఏర్పాటు చేస్తామన్నారు. క్లస్టర్ విధానం రద్దు చేసి.. 13,351 పంచాయతీలను స్వతంత్ర యూనిట్లుగా చేసినట్లు చెప్పారు. దీనివల్ల గ్రామీణ ప్రాంతాల వారికి మెరుగైన సేవలు అందించే వెసులుబాటు కలుగుతుందన్నారు. పంచాయతీల పాలన సంస్కరణల ఫలితాలు ప్రజలకు అందేలా చూడాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.



2లో

## స్నేహం అంటే అత్యాచారానికి లైసెన్స్ కాదు..!

## క్వాంటమ్ టెక్నాలజీ రీసెర్చ్ కి సహకారం అందించండి



2లో

## కల్తీకి బ్రాండ్ అంబాసిడర్ జగన్: మంత్రి అనగాని సత్యప్రసాద్



2లో

## కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి: కేసీఆర్



జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ ఉప ఎన్నికలో గెలుపే లక్ష్యంగా భారత రాష్ట్ర సమితి నాయకులకు పార్టీ అధినేత కేసీఆర్ దిశానిర్దేశం చేశారు. 2లో

## మత్స్యకారులను క్షేమంగా స్వస్థలాలకు తీసుకొస్తాం: కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు





2లో

## తెలంగాణను గ్లోబల్ లైఫ్ సైన్సెస్ హబ్‌గా మార్చడమే లక్ష్యం: మంత్రి శ్రీధర్‌బాబు




2లో

# సంపాదకీయం

## హమాస్ దుర్మార్గం ఇజ్రాయెల్ అమానుషం

అక్టోబర్ 7, 2023న ఇజ్రాయెల్‌పై హమాస్ చేసిన దాడి, నాజీ పాలన తర్వాత



జరిగిన అతి పెద్ద మానవ ఊచకోత. ఈ దాడి ప్రధానంగా జరిగింది మిలిటరీ మీద కాదు. ఐక్యరాజ్యసమితి నివేదిక ప్రకారం చనిపోయిన వారిలో సుమారు 850మంది పౌరులు ఉండగా 350మంది మిలిటరీ పోలీసులు ఉన్నారు. ఈ దాడిలో సేఫ్ హౌస్‌లో దాక్కోడానికి ప్రయత్నించిన సాధారణ పౌరులను%-% వారు పిల్లలా, వృద్ధులా అన్నదానితో సంబంధం లేకుండా%-% మంటల్లో తగలబెట్టారని ఐక్యరాజ్యసమితి నిర్ధారించింది. లూటీలు జరిగాయని, తలలు నరికివేయడం కూడా జరిగిందని ఆ నివేదిక తేల్చిచెప్పింది. అంతేగాక సెక్సువల్ వయెలెన్స్ మీద ఐరాస సెక్రెటరీ జనరల్ జరిపిన ప్రత్యేక పరిశోధనలో కిబ్బుట్జ్ ప్రాంతంలో రేప్‌లు, గ్యాంగ్ రేప్‌లు జరిగాయని తేలింది. ఎన్నోచోట్ల స్త్రీల అర్ధనగ్న, నగ్న దేహాలు పడివున్నాయని, మర్మాంగాల ఛేదనం జరిగిందని ఆ ఐరాస బృందం కనుగొన్నది. ఈ బృందం సుమారు 5000 ఫొటోలు, 50 గంటల నిడివి ఉన్న ట్రాఫిక్ కెమెరాలతో సహా అన్ని రకాల ఆడియో, వీడియో ఫైళ్లనూ పరిశీలించి, ప్రత్యక్ష సాక్షులను విచారించి ఈ నివేదికను రూపొందించింది. 'హమాస్' అనే పేరు 'హరఖత్ అల్ ముఖవా అల్ ఇస్లామియా' అన్న పూర్తిపేరుకు క్లుప్తపదం. దీనికి అర్థం 'ఇస్లామిక్ ప్రతిఘటన ఉద్యమం' అని. ఈ సంస్థ ఫండమెంటల్ స్వభావం కలిగినది. యాసర్ అరాఫత్ నాయకత్వంలో పాలస్తీనా విమోచన ఉద్యమంలో భాగంగా ఏర్పడిన పార్టీ 'ఫతా'. ఈ ఫతా పార్టీ పాలస్తీనాలోని వెస్ట్ బ్యాంక్‌ను పాలిస్తుంది. ఫతా పార్టీ ఆదర్శం ఒక సర్వసత్తాక, గణతంత్ర, లౌకిక పాలస్తీనాను ఏర్పరచడం.

అయితే హమాస్ భావజాలం అందుకు భిన్నమైనది. కేవలం ఇస్లాం మత సౌభ్రాతృత్వంతో కూడిన పాలస్తీనాను ఏర్పరచడమే దాని ఆదర్శం. ఆ సంస్థ 1988లో తన శాసనావళిలో స్పష్టంగా%-% ఇజ్రాయెల్‌ను తుడిచిపెట్టేసి జోర్డాన్ నది నుంచి మధ్యధరా సముద్రం దాకా పాలస్తీనా 'ఇస్లామిక్' సామ్రాజ్యాన్ని ఏర్పరచడం తన ఆదర్శమని రాసుకున్నది. హమాస్ ఇంతటి స్పష్టమైన ఉద్దేశంతో ఏర్పడటంతో సహజంగానే ఇజ్రాయెల్‌లో దీనిపట్ల అప్రమత్తత నెలకొన్నది. 2007 ఎన్నికల్లో ఫతా పార్టీని హమాస్ గాజాలో ఓడించింది (132 సీట్లకు గాను 74 సీట్లు గెలుచుకుంది). ఆ తర్వాత ఫతా సంస్థపై దాడులు, హత్యలు, చిత్రహింసలతో విరుచుకుపడింది. చివరకు ఆ ప్రాంతంలో తానే ఏకైక పార్టీగా మిగిలి, అధికారం చెలాయిస్తూ వచ్చింది. మిలిటరీ హత్యాకాండను నమ్ముతూ, తమను రూపుమాపే లక్ష్యంతో ఉన్న హమాస్ అధికారంలోకి రావటంతో సహజంగానే ఇజ్రాయెల్ 2007 తర్వాత గాజా చుట్టూ ఒక పూర్తి నిర్బంధ స్థితిని తీసుకువచ్చింది. అంతవరకు అమెరికా, యూరోప్‌ల నుంచి మిలియన్ డాలర్లలో అందే ఆర్థిక సహాయం కూడా నిలిచిపోయింది. హమాస్ ఒక విముక్తి పోరాట సంస్థ అని చెప్పే వాళ్ళకు విప్లవం ఎలా ఉంటుందో తెలియకపోయి ఉండాలి, లేదా అది 'ఫాల్స్ గ్లోరిఫికేషన్' ద్వారా సమర్థించడం అయినా అయి ఉండాలి. మన దేశ స్వాతంత్ర్యం కోసం భగత్‌సింగ్ పార్లమెంట్‌లో బాంబులు వేసాడు గాని, వెళ్ళి బ్రిటిష్ కుటుంబంలో చిన్నపిల్లల మీద, ఇంట్లో స్త్రీల మీద బాంబు వేయలేదు. మన దేశంలో మిలిటరీ విముక్తి పోరాటం చేస్తోందని చెప్పుకునే అతి పెద్ద సాయుధ పోరాట మావోయిస్ట్ సంస్థ కూడా ఇందులో కనీసం ఒకటవ వంతు హత్యాకాండకు కూడా పాల్పడలేదు. కేవలం మిలిటరీ పైన, పోలీసుల పైన, అధికార యంత్రాంగం పైన మాత్రమే దాడులు చేయడం అన్నది%-% ఏ విముక్తి పోరాటం అయినా పాటించే ఒక అలిఖిత యుద్ధ న్యాయం. నక్సలైట్లు భూస్వాముల ఇళ్ళల్లోకి ప్రవేశించి భూస్వాములను చంపిన సందర్భాలు ఉన్నాయి కానీ, వాళ్ళ ఇంట్లో భార్యలను చెరచడం, పిల్లల్ని తగలబెట్టడం జరగలేదు. హింసను అంగీకరించడం అంగీకరించకపోవడం అది వేరే చర్చ.

ఏ దిశా లేని హింస అన్నది కేవలం టెర్రరిజం మాత్రమే! అయితే హమాస్ నాయకుడు ఘజీ హమద్ "మేము అక్టోబర్ 7న చేసిన హత్యాకాండ వల్లనే ఈ రోజు ప్రపంచం మా సమస్యను గుర్తిస్తున్నది" అని ప్రకటించాడు. అడ్డూ అదుపూ లేని ఏ హింసనైనా ఎవరైనా గుర్తిస్తారు. ఆ గుర్తించేది ఏ దృక్పథంతో గుర్తిస్తున్నారు అన్నది ముఖ్యం. ఈ కనీస ఆలోచన లేని యుద్ధ వీరులు చేసే దుర్మార్గాన్ని లిబరల్స్ ఏ మాత్రం విచక్షణ లేకుండా తలకెత్తుకోవడం ఈ ప్రపంచ మానవ సమాజం చేసుకున్న దురదృష్టం. పాలస్తీనా సమస్య వేరు, హమాస్ ప్రతిఘటన వేరు. ఈ రెంటి మధ్య అయోమయానికి గురై, రెండిటినీ ఒకే రకంగా తలకెత్తుకోవడం అవివేకం. హమాస్ దాడి తర్వాత ఇజ్రాయెల్ ప్రతిస్పందన మరింత అమానుషం! అందులో '%జూతీశీజూశీతీఱశీఅఞవ తీవంజూశీఅంవ%' అన్నది లేదు. హమాస్ సభ్యులు ఇళ్ళ కింద, హాస్పిటల్స్ కింద టన్నెల్స్‌లోనూ దాక్కున్నారని చెప్పి ఇజ్రాయెల్ ఎడాపెడా హాస్పిటళ్లను, స్కూళ్లను పేల్చివేస్తుంటే మానవ సమాజం యావత్తూ సాక్షులుగా మిగిలిపోవాల్సి రావటం దారుణమైన స్థితి! ప్రపంచంలోనే అతిపెద్ద, అతిశక్తిమంతమైన సీక్రెట్ ఏజెన్సీగా పేరుమోసిన ఇజ్రాయెల్‌కి చెందిన 'మొసాద్' కూడా అక్టోబర్ దాడిని పసిగట్టలేకపోయిందంటే ఎంత సిగ్గుమాలిన విషయం! దాడి జరిగిన తర్వాత బందీలు ఎక్కడున్నారో, హమాస్ మిలిటెంట్లు ఎక్కడున్నారో కూడా ఆ ఏజెన్సీ పసిగట్టలేకపోయింది. ఫలితంగా ఎక్కడపడితే అక్కడ ఎయిర్ స్ట్రైక్స్ చేసి 67,000 మందిని ఇజ్రాయెల్ పొట్టనబెట్టుకుంది. ఇందులో 70 శాతం స్త్రీలు, పిల్లలు ఉన్నారు! అందులో హమాస్ మిలిటెంట్స్ 20 శాతం కూడా లేరు అని అంతర్జాతీయ మీడియా నివేదికలు చెప్తున్నాయి.

ఇజ్రాయెల్ ఇది 'కొలేటరల్ డ్యామేజ్' అని నచ్చచెప్తోంది. తమాషా ఏమంటే%-% 'ఇదంతా ఒట్టి కొలేటరల్ డ్యామేజ్ మాత్రమే! మెయిన్ డ్యామేజ్ అతి స్వల్పం! అంటే ఒక్క మిలిటెంట్‌ను చంపాలంటే నలుగురు సాధారణ పౌరులను చంపవచ్చు' అని ఇజ్రాయెల్ ఇక్కడ తీర్మానిస్తున్నది. ఇన్ని యుద్ధాలు జరిగిన ఈ భూ ఖండంలో ఇంత అమానుషంగా, ఇంత స్థాయిలో, ఇంత disproportionate గా సాధారణ ప్రజలు ప్రాణాలు కోల్పోయింది లేదు (నాగసాకి, హిరోషిమా బాంబ్ ఘటన మినహాయిస్తే). నేడు సామ్రాజ్య వాదానికి, ఇస్లామిక్ విస్తరణ వాదానికి మధ్యలో నలిగిపోతున్నది ప్రపంచం. ఒకరు ఆస్తుల గురించి రాజకీయాలు చేస్తే, మరొకరు తమ మత విశ్వాసం వ్యాప్తి కోసం, మూఢులైన ప్రజల్లో తమ అధికార ప్రాబల్యం కోసం మానవ సమాజ వినాశనానికి పాల్పడుతున్నారు. ఒక తోడేలుకీ, ఒక పులికీ మధ్య చిక్కుకున్న గొర్రెపిల్ల పాలస్తీనా! ఫతా పార్టీ పూర్తిగా విఫలం కావడంతో దిక్కు తోచని పాలస్తీనా ప్రజలు హమాస్ వెనుక గుడ్డిగా తరలివెళ్ళారు. అందుకు మతం అనే సెంటిమెంట్ బలంగా పనిచేసింది. ఇజ్రాయెల్ బోర్డర్ కంట్రోల్ పేరుతో చెక్ పాయింట్స్ పెట్టి పాలస్తీనా ప్రజలను విపరీతమైన వ్యథకు గురిచేసింది.

## తెలంగాణను గ్లోబల్ లైఫ్ సైన్సెస్ హబ్‌గా మార్చడమే లక్ష్యం: మంత్రి శ్రీధర్‌బాబు

మొదటి పేజీ తరువాయి

మెల్‌బోర్న్: తెలంగాణను గ్లోబల్ లైఫ్ సైన్సెస్ హబ్‌గా మార్చడమే ప్రభుత్వ లక్ష్యమని తెలంగాణ మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. మెల్‌బోర్న్‌లో ఆస్ట్రేలియా లైఫ్ సైన్సెస్ అత్యున్నత నిర్ణాయక సంస్థ 'ఆస్ బయోటెక్' నిర్వహించిన సదస్సులో శ్రీధర్‌బాబు కీలకోపన్యాసం చేశారు. తెలంగాణ లైఫ్ సైన్సెస్ సాధించిన పురోగతి, భవిష్యత్ ప్రణాళిక, పెట్టుబడులకు ఉన్న అనుకూలతలను వివరించారు.

"జీడీపీలో తెలంగాణ వాటా 5శాతం, గత ఆర్థిక సంవత్సరంలో జాతీయ సగటు కంటే రాష్ట్ర జీఎస్‌డీపీ ఎక్కువ. ఏడాదిన్నరలో రూ.3.2లక్షల కోట్ల పెట్టుబడులు తీసుకొచ్చాం. లైఫ్ సైన్సెస్ రంగాన్ని రాబోయే ఐదేళ్లలో 250 మిలియన్ డాలర్లకు చేర్చడమే లక్ష్యం. దీనికి సంబంధించి త్వరలో నూతన పాలసీ తీసుకు రాబోతున్నాం. గ్లోబల్ లైఫ్ సైన్సెస్ అట్లాస్‌లో భారత్ నుంచి హైదరాబాద్‌కు మాత్రమే స్థానం దక్కింది. బయో డిజిటల్ యుగానికి కావాల్సిన అత్యుత్తమ వనరులు అందించేలా యువతను తీర్చిదిద్దుతున్నాం" అని మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు.

## క్వాంటమ్ టెక్నాలజీ రీసెర్చ్ కి సహకారం అందించండి

మొదటి పేజీ తరువాయి

**రాష్ట్రాభివృద్ధి లక్ష్యసాధనకు ఏపీతో కలిసి పనిచేయండి**

**ఏఐ, సైబర్ సెక్యూరిటీ నైపుణ్యాభివృద్ధిలో భాగస్వామ్యం వహించండి**

**యూనివర్సిటీ ఆఫ్ మెల్‌బోర్న్ ను సందర్శించిన మంత్రి నారా లోకేష్**

రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ ఆస్ట్రేలియాలోని మెల్‌బోర్న్ విశ్వవిద్యాలయం (యూనివర్సిటీ ఆఫ్ మెల్‌బోర్న్) ను సందర్శించారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎమ్మా జాన్స్టన్, డిప్యూటీ వైస్ ఛాన్సలర్ (గ్లోబల్, కల్చర్ అండ్ ఎంగేజ్ మెంట్) ప్రొఫెసర్ మైఖేల్ వెస్లీ, డీన్ ఆఫ్ ఆర్ట్స్ ప్రొఫెసర్ జెన్నీఫర్ బాలింట్, డీన్ ఆఫ్ ఎడ్యుకేషన్ ప్రొఫెసర్ మారెక్ టెసార్, డీన్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ ఐటీ ప్రొఫెసర్ అంపలవనపిళ్లై (థాస్) నిర్మలథాస్, డీన్ ఆఫ్ సైన్స్ ప్రొఫెసర్ మోయిరా ఓ'బ్రియన్ తదితర ఎగ్జిక్యూటివ్ లు లోకేష్ కు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా క్వాంటమ్ పరిశోధనలు, ఉపాధ్యాయ శిక్షణపై వర్సిటీ ఉన్నతస్థాయి బృందంతో మంత్రి లోకేష్ చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ.. ఏపీ ప్రభుత్వం, విశ్వ విద్యాలయాలతో కలిసి కృత్రిమ మేధస్సు (ఏఐ), సైబర్ సెక్యూరిటీ, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ (ఐఓటీ) వంటి అధునాతన సాంకేతికలపై స్థిరమైన పద్ధతుల్లో నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను రూపొందించాలని కోరారు. క్వాంటమ్ టెక్నాలజీ రీసెర్చ్ కు సహకరించాలని అన్నారు. ఆంధ్రప్రదేశ్ లో రెన్యువబుల్ ఎనర్జీ, వ్యవసాయం, ఆరోగ్య రంగాల్లో సంయుక్త పరిశోధనా కేంద్రాలను ఏర్పాటు చేసి రాష్ట్రాభివృద్ధి లక్ష్యాలను సాధించడంలో భాగస్వామ్యం వహించండి. పంట దిగుబడులు, వాటర్ మేనేజ్ మెంట్, స్థిరమైన వ్యవసాయ పద్ధతులను మెరుగుపరచడంపై ఏపీలోని ఆచార్య ఎన్ జి రంగా విశ్వవిద్యాలయంతో కలిసి పరస్పర సహకారంతో పరిశోధనలు నిర్వహించండి. స్థానిక సంస్థలను భాగస్వాములుగా చేసి డిజిటల్ హెల్త్ సొల్యూషన్స్, టెలీ మెడిసిన్ ద్వారా ఆరోగ్య సేవలను మెరుగుపర్చేందుకు సహకారం అందించండి. స్మార్ట్ సిటీ ప్లానింగ్, వ్యర్థ నిర్వహణ, పునరుత్పాదక శక్తి రంగాల్లో నైపుణ్యాలను పంచి ఆంధ్రప్రదేశ్ పట్టణ అభివృద్ధి లక్ష్యాల సాధనకు మద్దతుగా నిలవాలని మంత్రి లోకేష్ విజ్ఞప్తి చేశారు.

## స్నేహం అంటే అత్యాచారానికి లైసెన్స్ కాదు..!

మొదటి పేజీ తరువాయి

పోక్సో కేసు విచారణలో భాగంగా దిల్లీ హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. స్నేహం అంటే అత్యాచారం చేయడానికి లైసెన్స్ కాదని పేర్కొంది. తామిద్దరం స్నేహితులమని పేర్కొంటూ.. నిందితుడు ముందస్తు బెయిల్ కోరిన నేపథ్యంలో కోర్టు ఆగ్రహం వ్యక్తంచేసింది.

మైనర్ అయిన బాధితురాలు చేసిన ఫిర్యాదు ప్రకారం.. కొన్నేళ్లుగా నిందితుడితో ఆమెకు పరిచయం ఉంది. ఆమెను అతడు తన స్నేహితుడి ఇంట్లో బంధించి, కొట్టి, లైంగికంగా వేధించాడు. ఈ విషయాన్ని ఎవరికైనా చెప్తే చంపేస్తానని బెదిరించాడు. అయితే తామిద్దరం ఇష్టపూర్వకంగా ఆ బంధాన్ని కొనసాగించామని, ఎఫ్ఐఆర్ నమోదులో అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ తనకు ముందస్తు బెయిల్ ఇవ్వాలని నిందితుడు కోర్టును ఆశ్రయించాడు. దీనిపై తాజాగా విచారణ జరిగింది. జస్టిస్ స్వర్ణ కాంత శర్మ ఈ ముందస్తు బెయిల్ పిటిషన్‌ను తిరస్కరించారు.

గతంలోనూ నాలుగుసార్లు ఈ అభ్యర్థనను కోర్టు తిరస్కరించినప్పటికీ.. అతడు విచారణలో భాగం కాకపోవడాన్ని ప్రశ్నించారు. "బాధితురాలు, నిందితుడు స్నేహితులే అయినప్పటికీ.. బాధితురాలిపై పదేపదే అత్యాచారం చేయడానికి, స్నేహితుడి ఇంట్లో బంధించేందుకు, కనికరం లేకుండా కొట్టేందుకు స్నేహం ఎలాంటి లైసెన్స్ ఇవ్వదు" అని కోర్టు వ్యాఖ్యానించింది. ఎఫ్ఐఆర్ నమోదు అలస్యమైందంటూ నిందితుడు చేసిన వ్యాఖ్యను తోసిపుచ్చింది. "భయం, తన మనసుకు తగిలిన గాయం కారణంగా ఈ ఘటన గురించి తల్లిదండ్రులకు చెప్పడానికి బాధితురాలు సంకోచించడం సహజమే" అని వ్యాఖ్యానించింది. ఈ ఆరోపణల తీవ్రత దృష్ట్యా బెయిల్ అభ్యర్థనను తిరస్కరిస్తున్నట్లు పేర్కొంది.

ఆయనే వికాస్‌శీల్ ఇన్‌సాన్ పార్టీ వ్యవస్థాపకుడు 'ముకేశ్ సహనీ'. కొన్నేళ్ల క్రితం రాష్ట్ర రాజకీయాల్లో దూకుడుగా వ్యవహరించిన ఆయన .. విపక్షం తరఫున మరోసారి కీలక పాత్ర పోషించేందుకు సిద్ధమయ్యారు.

**ఎవరీ సహనీ..?**

ముకేశ్ సహనీ దర్భంగాలో ఓ మత్స్యకారుల కుటుంబంలో 1981లో జన్మించారు. 19వ ఏట ముంబయికి వెళ్లి సేల్స్‌మ్యాన్‌గా పనిచేసిన ఆయన.. కొంతకాలానికి స్టేజ్ డిజైనర్‌గా బాలీవుడ్‌లో అడుగుపెట్టారు. ముకేశ్ సినీవరల్డ్ పేరుతో ఓ చిన్న కంపెనీని స్థాపించి సినీ పరిశ్రమలో గుర్తింపు తెచ్చుకున్నారు. నిషాద్ (పడవలు నడిపే, జాలర్లు) వర్గానికి చెందిన ఈయన.. పట్నా, దర్భంగాలలో పలు సేవా కార్యక్రమాలు మొదలుపెట్టి తన సామాజిక వర్గం 'మల్లా కుమారుడు' (%వాశీఅ శీట మీఆశ్రీశ్రీఖష్ట్ర%)గా తనదైన ముద్ర వేసుకున్నారు. మల్లా.. నిషాద్ వర్గంలో ఉప కులంగా ఉంది. రాష్ట్రంలో నిషాద్‌ల జనాభా 9.6శాతంగా ఉండగా, సహనీకి చెందిన మల్లాలు 2.6శాతంగా ఉన్నట్లు అంచనా.

**కాషాయ ఆగ్రహానికి గురై..**

ప్రధాని మోదీ చొరవతో 2015 అసెంబ్లీ ఎన్నికల సమయంలో భాజపాకు మద్దతుగా ప్రచారం చేసిన సహనీ.. తదనంతరం నిషాద్ వర్గ నాయకుడిగా ఎదిగారు. అయితే, తమ వర్గానికి ఎస్సీ హోదా కల్పిస్తామని ఇచ్చిన హామీ నేరవేర్చకపోవడంతో కాషాయ పార్టీకి ఆయన దూరమయ్యారు. అదే ఏడాది నిషాద్ వికాస్ సంఘ్ పేరుతో తన సామాజిక వర్గాన్ని ఏకీకృతం చేసే ప్రయత్నం చేశారు. 2018లో వికాస్‌శీల్ ఇన్‌సాన్ పార్టీ (%ఎఖూ%)ని స్థాపించారు. 2019 సార్వత్రిక ఎన్నికల్లో మహాగఠ్‌బంధన్‌లో చేరి పోటీ చేసినప్పటికీ ఖాతా తెరవలేదు. 2020 అసెంబ్లీ ఎన్నికల్లో మళ్లీ ఎన్డీయే కూటమి తరఫున పోటీ చేయగా.. వీఐపీ తరఫున నలుగురు అభ్యర్థులు విజయం సాధించారు. ఎన్నికల్లో ఓడిపోయిన సహనీకి ఎమ్మెల్సీగా అవకాశం ఇచ్చిన భాజపా.. పశుసంవర్ధక, మత్స్య శాఖ మంత్రి పదవి అప్పగించింది. అయితే, ఆ పార్టీకి చెందిన ఓ ఎమ్మెల్యే మరణించడం, మరో ముగ్గురు 2022లో భాజపాలో చేరిపోవడంతో పార్టీకి ప్రాతినిధ్యం లేకుండా పోయింది. సహనీ ఎమ్మెల్సీ పదవి కూడా ముగియడం, మరోసారి భాజపా అవకాశం ఇవ్వకపోవడంతో ఆయన మంత్రి పదవికి దూరమయ్యారు.

**అదే వ్యూహం..**

మహాగఠ్‌బంధన్‌లో ప్రధాన పార్టీలుగా ఉన్న ఆర్జేడీ, కాంగ్రెస్, కమ్యూనిస్టు పార్టీ (ఎంఎల్) లిబరేషన్‌లు సీట్ల పంపకాల కోసం కుస్తీ పడ్డాయి. ఈ నేపథ్యంలో నిషాద్ వర్గానికి మరింత చేరువయ్యేందుకు ప్రయత్నించిన విపక్ష కూటమి.. వీఐపీని తమవైపు తిప్పుకునేందుకు వ్యూహాలు రచించినట్లు తెలుస్తోంది. ఇందులో భాగంగా ఉప ముఖ్యమంత్రి హామీ ఇవ్వడం ద్వారా గతంలో ఎన్డీయే వైపు మొగ్గు చూపిన ఈ వర్గం ఓటర్లు ఈసారి తమకు మద్దతుగా నిలుస్తారని విపక్ష ఇండియా కూటమి ఆశిస్తోంది.

## మలేసియాలో మోదీ- ట్రంప్ భేటీ లేదు

మొదటి పేజీ తరువాయి

ఈ ఆసియాన్- భారత్‌ల వ్యూహాత్మక భాగస్వామ్య బలోపేతానికి ఎదురుచూస్తున్నట్లు రాసుకొచ్చారు. ఈ సదస్సుకు వెళ్లని నేపథ్యంలో కంబోడియా పర్యటన కూడా వాయిదా పడింది. ఇక, ఈ సదస్సుకు ట్రంప్‌తో సహా అనేక దేశాల నాయకులు హాజరుకానున్నారు. భారత ప్రధాని గైర్హాజరు నేపథ్యంలో మోదీ, ట్రంప్‌ల భేటీ కూడా జరగదు.

భారత్, పాక్ సంబంధాలపై చర్చించాం

ఈ ఆసియాన్‌లో మలేసియా, ఫిలిప్పీన్స్, సింగపూర్, థాయ్‌లాండ్, వియత్నాం, మయన్మార్ వంటి 10 దేశాలు సభ్యదేశాలుగా ఉన్నాయి. గత కొన్నేళ్లుగా భారత్- ఆసియాన్‌ల మధ్య ద్వైపాక్షిక సంబంధాలు గణనీయంగా పెరిగాయి. వాణిజ్యం, పెట్టుబడి రంగాలతో పాటు భద్రత, రక్షణల్లో సహకారంపై దృష్టి సారించాయి.

## మహాగఠ్‌బంధన్ సీఎం అభ్యర్థిగా తేజస్వీ యాదవ్

మొదటి పేజీ తరువాయి

సీఎం అభ్యర్థి గురించి గురువారం అధికారిక ప్రకటన వెలువడింది. బిహార్ రాజధాని పట్నాలో దీనికి సంబంధించి మీడియా సమావేశం జరిగింది. "తేజస్వీయాదవ్ మా కూటమి అభ్యర్థి. మరి మీ అభ్యర్థి ఎవరు..?" అని ఎన్డీయేకు మహాగఠ్‌బంధన్ సవాల్ విసిరింది. సీఎం ఫేస్‌తో పాటు ఉప ముఖ్యమంత్రి అభ్యర్థిని విపక్ష కూటమి ప్రకటించడం గమనార్హం. వికాస్‌శీల్ ఇన్‌సాన్ పార్టీ వ్యవస్థాపకుడు ముకేశ్ సహనీ డిప్యూటీ సీఎం అభ్యర్థి అని కాంగ్రెస్ నేత అశోక్ గహ్లోత్ వెల్లడించారు. ఇదిలాఉంటే.. ఈ ప్రెస్‌మీట్ పోస్టర్లలో కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ ఫొటో కనిపించలేదు. కేవలం తేజస్వి ఫొటో మాత్రమే దర్శనమిచ్చింది. "ఇది సంయుక్త మీడియా సమావేశమా..? కానీ ఒక్క ఫొటోనే ఉంది. కాంగ్రెస్, రాహుల్‌కు వారి స్థానమేంటో చూపించారా..?" అని భాజపా వ్యంగ్యాస్త్రాలు విసిరింది.

కాగా.. కాంగ్రెస్ 61 స్థానాల్లో పోటీకి దిగింది. ఆర్జేడీ 143 మంది అభ్యర్థుల పేర్లను ప్రకటించగా.. సీపీఐ తొమ్మిది, సీపీఐ (ఎం) నాలుగు స్థానాల్లో బరిలోకి దిగాయి. ఎనిమిది స్థానాల్లో.. కాంగ్రెస్, ఆర్జేడీ, వామపక్ష పార్టీలు తమ అభ్యర్థులను ప్రకటించాయి. దీంతో ఆయా స్థానాల్లో కూటమి అభ్యర్థుల మధ్యే పోటీ నెలకొంది (%దీఱష్ట్రఱతీ ాంంవఎశ్రీఎ జుశ్రీవష్ఱశీఅం%). ఈ పరిణామంతో కూటమిలో చీలిక వచ్చిందనే వదంతులకు బలం ఏర్పడింది. అయితే, కూటమి పార్టీలు తమలో తాము పోటీపడతాయా, సయోధ్య కుదుర్చుకొని ఉమ్మడి అభ్యర్థులను నిర్ణయిస్తాయా అనేది ఆసక్తికరంగా మారింది.

## కల్తీకి బ్రాండ్ అంబాసిడర్ జగన్: మంత్రి అనగాని సత్యప్రసాద్

మొదటి పేజీ తరువాయి

మంగళగిరి: కల్తీకి బ్రాండ్ అంబాసిడర్ జగనే అని మంత్రి అనగాని సత్యప్రసాద్ ఆరోపించారు. రాష్ట్ర ప్రజలపై పులివెందుల ఎమ్మెల్యే జగన్‌కు అంత కోపం ఎందుకని ప్రశ్నించారు. ప్రజలకు మేలు జరుగుతుంటే ఎందుకు అడ్డుకుంటున్నారని నిలదీశారు. తెదేపా కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు.

"రాష్ట్రానికి పెట్టుబడులు తెచ్చేందుకు సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ కష్టపడుతున్నారు. విశాఖను ఐటీ హబ్‌గా మార్చేందుకు కృషి చేస్తున్నారు. వైకాపా నేత జోగి రమేశ్‌తో నకిలీ మద్యం కేసు నిందితుడు జనార్ధన్‌రావు మాట్లాడింది నిజం కాదా? తప్పు చేసినవారు ఎవరైనా మా పార్టీ ఊరుకోదు. మా పార్టీ నేతలు తప్పు చేసినా వెంటనే చర్యలు తీసుకుంటారు. నాణ్యమైన మద్యం సరఫరా చేసేందుకు మేం అనేక చర్యలు తీసుకున్నాం. జూదంపై జగన్ ఇప్పుడు మాట్లాడుతున్నారు.. మీ హయాంలో ఏం చేశారు? గతంలో నేను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు.. మా నియోజకవర్గంలో జూదం జరుగుతోందని లేఖ రాస్తే కనీస స్పందనలేదు. జూదం ఎక్కడ జరిగినా కూటమి ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకుంటుంది. పార్ట్‌టైమ్ విజిటర్‌గా వచ్చి మాపై దుష్ప్రచారం చేయడం తగదు" అని విమర్శించారు.

## మత్స్యకారులను క్షేమంగా స్వస్థలాలకు తీసుకొస్తాం

మొదటి పేజీ తరువాయి

శ్రీకాకుళం: పొరపాటున బంగ్లాదేశ్ సముద్ర జలాల్లో ప్రవేశించి అక్కడి నేవీ అధికారులకు చిక్కిన విజయనగరం జిల్లా మత్స్యకారులను క్షేమంగా స్వస్థలాలకు చేరుస్తామని కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు తెలిపారు. ఈ విషయంపై బుధవారం రాత్రి విదేశాంగ మంత్రి జైశంకర్‌తో చర్చించినట్లు వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వం తరఫున అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. మత్స్యకారులను తిరిగి రప్పించేందుకు బంగ్లాదేశ్ ఎంబసీ, అధికారులతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నట్లు రామ్మోహన్‌నాయుడు తెలిపారు. విజయనగరం జిల్లాకు చెందిన 8 మంది మత్స్యకారులు బుధవారం తెల్లవారుజామున బంగ్లాదేశ్ జలాల్లోకి ప్రవేశించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో వారిని తిరిగి రప్పించేందుకు కేంద్రమంత్రి చర్యలు చేపట్టారు.

## కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి: కేసీఆర్

మొదటి పేజీ తరువాయి

ఎర్రవల్లి: జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ ఉప ఎన్నికలో గెలుపే లక్ష్యంగా భారత రాష్ట్ర సమితి నాయకులకు పార్టీ అధినేత కేసీఆర్ దిశానిర్దేశం చేశారు. ఎర్రవల్లిలోని వ్యవసాయ క్షేత్రంలో దాదాపు రెండున్నర గంటలకుపైగా పార్టీ సీనియర్ నేతలతో కేసీఆర్ సమావేశమయ్యారు. ఉప ఎన్నిక ప్రచారంలో అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించారు.

"కాంగ్రెస్ బాకీ కార్డులను జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ప్రతి ఇంటికి పంచాలి. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక తెలంగాణ ఆగమైంది.. ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి. ఆగమవుతున్న తెలంగాణను కాపాడుకోవాల్సిన అవసరముంది. ప్రజల్లో కాంగ్రెస్ వైఫల్యాలపై విస్తృతంగా చర్చ జరగాలి" అని కేసీఆర్ అన్నారు. సమావేశంలో మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్ రావు, జూబ్లీహిల్స్ అభ్యర్థి సునీత, పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ మంత్రులు, సీనియర్ నేతలు పాల్గొన్నారు.

## మూసారాంబాగ్ వద్ద మూసీపై పాత వంతెన కూల్చివేత

హైదరాబాద్: మూసీ నదిపై మూసారాంబాగ్ వద్ద ఉన్న పాత వంతెనను జీహెచ్ఎంసీ అధికారులు కూల్చివేశారు. ఇటీవల మూసీ వరదలకు పాత వంతెన పూర్తిగా దెబ్బతిని రవాణాకు అనుకూలంగా లేకపోవడంతో గత కొన్ని రోజులుగా రాకపోకలు నిలిపివేశారు. వరద కారణంగా వంతెనకు క్రాక్స్ రావడం, రెయిలింగ్ పెచ్చులూడి పోవడం, అక్కడక్కడా ఇనుపరాడ్లు తేలి ప్రమాదకర స్థితిలో ఉండటంతో జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్ విభాగం అధికారులు వంతెను పూర్తిగా పరిశీలించి మూసివేశారు.

ట్రాఫిక్ పోలీసులు సైతం వంతెనపై రాకపోకలకు అనుమతులు నిలిపివేశారు. ఈ క్రమంలో ముందస్తుగా పాత వంతెనపై ఎలాంటి ప్రమాదాలు జరగకుండా పూర్తిగా కూల్చివేస్తున్నారు. పాత వంతెన స్థానంలో కొత్తగా మరో వంతెన నిర్మాణానికి జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్ విభాగం ప్రతిపాదనలు సిద్ధం చేస్తోంది. ప్రస్తుతం అంబర్ పేట వైపు వెళ్లే వాహనాలను గోల్నాక వంతెన మీదుగా దారి మళ్లించారు. పాత వంతెన కూల్చివేతతో కాలినడకన వెళ్లే వారు ఇబ్బందులు

# మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవం

**-చేర్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బి నల్ల నాగుల శ్వేత వెంకన్న**



చేర్యాల వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో పిఏసిఎస్ ఆధ్వర్యంలో మొక్కజొన్నల కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవం చేయడం జరిగింది. ప్రారంభోత్సవం అనంతరం వారు మాట్లాడుతూ రైతులు ఎవరు కూడా దళారులను నమ్మి మోసపోకుండా వ్యవసాయ యార్డులో ప్రభుత్వ కనీస మద్దతు ధరకు పొందగలరని సూచించారు. ప్రభుత్వ కనీస మద్దతు ధర 2400 రూపాయలుగా నిర్ధారించడం జరిగింది. కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చేర్యాల నల్ల నాగుల శ్వేతా వెంకన్న , వైస్ చైర్మన్ జీవన్ రెడ్డి , పిఏసిఎస్ వైస్ చైర్మన్ వెలుగల శ్రీనివాస్ , వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు లక్ష్మీనారాయణ , కృష్ణారెడ్డి , మరియు సుదర్శన్ రెడ్డి , కోళ్ల సాయిలు, రాజి రెడ్డి , మరియు అధికారులు , రైతులు , హమాలీలు , ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# లిజాతీయస్థాయి సాఫ్ట్ బేస్ బాల్ క్రీడలకు గాయత్రీ విద్యానికేతన్ విద్యార్థులు ఎంపిక

మేకార్తి దినపత్రిక అక్టోబర్ 23 ప్రతినిధి




ఈ నెల 18,19 తేదీలలో కోరుట్ల లో జరిగిన రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ సాఫ్ట్ బేస్ బాల్ క్రీడల్లో గాయత్రి విద్యానికేతన్ విద్యార్థులు ఎ.లాస్య ప్రియ,ఎ. మహిమ, కే.తనీష్ 9వ తరగతి పెద్దపెల్లి జిల్లా తరపున రాష్ట్రస్థాయిలో ప్రాతినిధ్యం వహించి, ఉత్తమ ప్రతిభ చూపి జాతీయస్థాయికి అర్హత సాధించారు. వీరు నవంబర్ మహారాష్ట్రలో జరిగే జాతీయ స్థాయి పోటీలలో పాల్గొంటారు. ఈ ఎంపిక పట్ల గాయత్రి విద్యాసంస్థల చైర్మన్ అల్లంకి శ్రీనివాస్ విద్యార్థుల యొక్క ప్రతిభను మరియు నైపుణ్యత శైలిని అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఎ. రజనీ దేవి ప్రిన్సిపాల్ విజయ్, వ్యాయామ ఉపాధ్యాయులు ఎ. అజయ్ కుమార్, బి. మంజుల సంతోషాన్ని వ్యక్తం చేసి అభినందించారు.

# ఒకే రోజు 4 లక్షల 25 వేల 3 ఎల్వోసి మంజూరు చేపించిన రాష్ట్ర ప్రభుత్వ విప్

మేకార్తి దినపత్రిక అక్టోబర్ ప్రతినిధి



రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ నియోజకవర్గనికి చెందిన అయోధ్య పార్వారములు అనారోగ్య సమస్యల వలన అత్యవసర చికిత్స అవసరం ఉన్నదని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కి తెలియజేయగానే తక్షణమే స్పందించి నిమ్స్ ఆసుపత్రిలోని వైద్య సిబ్బందితో చర్చలు జరిపి ప్రత్యేకమైన చికిత్స అందించవలసిందిగా ఆదేశిస్తూ మరియు ప్రభుత్వం నుండి 2 లక్షల 50 వెల రూపాయలు, లింగంపల్లి గ్రామానికి చెందిన చిర్ర వేణుకు కు 1 లక్ష దమ్మనపేట గ్రామానికి చెందిన ఆరుట్ల లింగ రెడ్డి 75 వెలు ఆర్థిక సహాయంగా వెంటనే వైద్య ఖర్చులకు డబ్బులను మంజూరు చేపించారు..కాగ ఎల్ఓసి మంజూరు చేపించడం పట్ల బాధిత కుటుంబ సభ్యుల హర్షం వ్యక్తం చేస్తున్నారు

# బద్దిపడగ గ్రామంలో ఉచిత కంటి వైద్య శిబిరం

మేకార్తి దినపత్రిక అక్టోబర్ 23
సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల నవజీవన్.



సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం బద్దిపడగ గ్రామంలో ప్రభుత్వ ప్రధానోపాధ్యాయులు పులగుర్ల రాజేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో అధ్య కంటి హాస్పిటల్ కంటి వైద్య నిపుణులు డాక్టర్ మాధవి,డాక్టర్ బాలకిషన్ సహకారంతో లిఉచితంగా 90మంది పాఠశాల విద్యార్థినీ,విద్యార్థులకు కంటి పరీక్షలు చేయగా 9మంది విద్యార్థులకు దృష్టిలోపాన్ని గుర్తించారు. మరియు గ్రామ ప్రజలకు కంటి పరీక్షలు నిర్వహించడం జరిగింది.వైద్య శిబిరానికి 60 మంది హాజరు కాగా 20మందికి కంటి ఆపరేషన్ అవసరమని గుర్తించిన వైద్యులు 8మందికి ఆపరేషన్ చేస్తామని తెలిపారు.ఇట్టి వైద్య శిభిరానికి సహకరించిన ప్రధానోపాధ్యాయులు పులగుర్ల రాజేశ్వర్ రెడ్డి కి,ఉపాధ్యాయ బృందానికి మరియు ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్నా గ్రామ తాజా మాజీ సర్పంచ్,తాజా మాజీ ఉప సర్పంచ్, గ్రామ కార్యదర్శి ,గ్రామ యువతకు,గ్రామ పెద్దలందరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేసినారు.

# కార్తీక మాసం పర్వదినాల సందర్భంగా చార్మినార్ వద్ద



మేకార్తి దినపత్రిక అక్టోబర్ 23
హైదరాబాద్

కార్తీక మాసం పర్వదినాల సందర్భంగా చార్మినార్ వద్ద ఉన్న భాగ్యలక్ష్మి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజల్లో పాల్గొన్న గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి.

# స్థానిక ఎన్నికలు.. తెలంగాణ కేబినెట్ కీలక నిర్ణయం

మేకర్తి దినపత్రిక అక్టోబర్ 23
హైదరాబాద్




తెలంగాణ కేబినెట్ కీలక నిర్ణయం తీసుకుంది. స్థానిక ఎన్నికల్లో పోటీచేసేందుకు ప్రస్తుతం అమల్లో ఉన్న ఇద్దరు పిల్లల నిబంధనను ఎత్తివేసేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది.సీఎం రేవంత్ అధ్యక్షతన జరుగుతోన్న కెబినెట్ ..తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం 2018లోని సెక్షన్ 21(3)ని తొలగించాలని కేబినెట్ నిర్ణయించింది

స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు ఇద్దరు పిల్లలు మాత్రమే ఉండాలన్న నిబంధనను ఎత్తివేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆర్డినెన్స్ జారీ చేయనుంది. ఈ మేరకు తెలంగాణ పంచాయతీరాజ్ చట్టం 2018 లోని సెక్షన్ 21(3) ని సవరించేందుకు ఇటీవల కేబినెట్ నిర్ణయించింది. ఈ ఫైల్ పై పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధిశాఖ మంత్రి సీతక్క, సీఎం రేవంత్ ఇప్పటికే సంతకం చేశారు. ఇవాళ కేబినెట్ ఆమోదించడంతో ఆ ఫైల్ ను గవర్నర్ జిష్ణుదేవ్ వర్మకు పంపనున్నారు. గవర్నర్ సంతకం తర్వాత ఆర్డినెన్స్ జారీచేయనున్నారు. 1994లో అప్పటి ప్రభుత్వం కుటుంబ నియంత్రణపై అవగాహన కల్పించడంలో భాగంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇద్దరు పిల్లల నిబంధనను అమల్లోకి తెచ్చింది. ఈ చట్టం ప్రకారం 1994 తర్వాత మూడో సంతానం కలిగితే వారు స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీకి అనర్హులు. ఏపీ నుంచి తెలంగాణ విడిపోయాక 2018లో తెలంగాణ పంచాయతీరాజ్ చట్టాన్ని రూపొందించిన కేసీఆర్ ప్రభుత్వం.. ఇద్దరు పిల్లల నిబంధనను టచ్ చేయలేదు.

పంచాయతీరాజ్ చట్టం 2018 సెక్షన్ 21(3) ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఇద్దరి కంటే ఎక్కువ పిల్లలున్న వారు అనర్హులు. అయితే.. ప్రస్తుతం కుటుంబ నియంత్రణపై అవగాహన పెరిగినందున పాత నిబంధనను మార్చి ఇద్దరి కంటే ఎక్కువ సంతానం ఉన్న వారికి సైతం పోటీ చేసే అవకాశం ఇవ్వాలని పలు రాజకీయ పార్టీలు కోరాయి. 2024 డిసెంబర్ 20న జరిగిన రాష్ట్ర మంత్రి వర్గ సమావేశంలో ఈ ప్రతిపాదన రాగా మంత్రి వర్గం ఆమోదించలేదు. తాజాగా ఇవాళ జరిగిన కేబినెట్..పంచాయతీ ఎన్నికల్లో ఇద్దరు పిల్లల నిబంధనను ఎత్తివేతకు ఆమోదం తెలిపింది.బి

# జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రజిత

మేకార్తి దినపత్రిక అక్టోబర్ 23
సిరిసిల్ల ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గల వైద్య అధికారు లతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో మరియు ఆరోగ్య ఉప కేంద్ర పరిధిలో గల గ్రామాలలో విష జ్వరాల ( డెంగ్యూ, చికెన్ గున్యా, మలేరియా, మెదడువాపు, బోదకాలు) మంగళ, శుక్రవారం లో డ్రై డే కార్యక్రమాలు నిర్వహించి దోమ నివారణలో గ్రామపంచాయతీ సిబ్బంది సమన్వయంతో నిర్వహించి జిల్లాలో విష జ్వరాలను నివారించాలని, జ్వర పిడుతులను గుర్తించి రక్త పరీక్ష నిర్వహించి చికిత్స అందించాలని సూచించారు. మాత శిశు సంరక్షణ లో గర్భిణీ స్త్రీలను గుర్తించి రికార్డులలో నమోదు గర్భిణీ స్త్రీల చెకప్ లు కనీసం నాలుగు అందించి ప్రభుత్వ ఆసుపత్రికి సాధారణ ప్రసవాల కొరకు ప్రోత్సహించాలని మరియు కేంద్ర ఆరోగ్య పథకాలపై సమీక్షించినారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు డాక్టర్ అంజలి, డాక్టర్ సంపత్ కుమార్, డాక్టర్ రామకృష్ణ, డాక్టర్ అనిత, డాక్టర్ నహిమ మరియు జిల్లాలోని



ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులు పాల్గొన్నారు.

# జిల్లాను అన్ని రంగాల్లో ప్రథమ స్థానంలో నిలపాలి

**-టీం వర్క్ చేయాలి**
**-ఇంచార్జి కలెక్టర్ గరిమా అగ్రవాల్**
**-వివిధ శాఖల జిల్లా అధికారులతో సమీక్ష**

మేకార్తి దినపత్రిక అక్టోబర్ 23
సిరిసిల్ల ప్రతినిధి



ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలు విజయవంతంగా అమలు చేస్తూ.. జిల్లాను అన్ని రంగాల్లో ప్రథమ స్థానంలో నిలిపేలా పని చేయాలని జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమా అగ్రవాల్ పిలుపు ఇచ్చారు. ఇంచార్జి కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా అన్ని శాఖల అధికారులతో మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జి కలెక్టర్ మాట్లాడారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి ప్రభుత్వ లక్ష్యాలు పూర్తి చేయాలని ఆదేశించారు. అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేయాలని సూచించారు. రెసిడెన్షియల్, అన్ని విద్యాలయాల్లో మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం పెట్టాలని ఆదేశించారు. ప్రభుత్వ దవాఖానల్లో మెరుగైన వైద్యం అందించాలని పేర్కొన్నారు. ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణికి అన్ని శాఖల అధికారులు సమయానికి హాజరుకావాలని ఆదేశించారు. ఏమైనా ఇబ్బందులు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు.సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ గడ్డం నగేష్, ఆర్డీవోలు వెంకటేశ్వర్లు, రాధాభాయ్ ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

# విజయవంతంగా ముగిసిన ఎన్ఎస్ఎస్ శిబిరం

మే కార్తి దినపత్రిక అక్టోబర్ 23
సిద్దిపేట్ టౌన్ రిపోర్టర్ రంజిత్ కుమార్

చదువుపై దృష్టి పెట్టి, మంచి ఉద్యోగం సంపాదించి, తల్లిదండ్రులకు పేరు తీసుకురావాలని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్. సత్యనారాయణ రెడ్డి విద్యార్థులకు సూచించారు. గురువారం నాంచార్‌పల్లి గ్రామంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో వారం రోజుల పాటు నిర్వహించిన ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం విజయవంతంగా ముగిసింది. ముగింపు కార్యక్రమానికి ప్రధాన అతిథిగా కళాశాల ప్రిన్సిపాల్ హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ...శిబిరం విజయవంతం కావడానికి మీరు చూపిన సేవా తత్వం, క్రమశిక్షణ, మరియు జట్టు భావనకు నిదర్శనమన్నారు. శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించినందుకు ఎన్ఎస్ఎస్ క్యాంప్ అధికారి నగేశ్ ని ప్రత్యేకంగా అభినందించారు. తదుపరి విద్యార్థి కౌన్సిలర్ సిహెచ్.కనకచంద్రం మాట్లాడుతూ జీవితంలో ఎదురయ్యే ప్రతి సవాలు ఒక అవకాశమన్నారు. తదనంతరం ఎన్ఎస్ఎస్ క్యాంప్ అధికారి డి. నగేశ్ మాట్లాడుతూ విజయం సాధించే వరకు ప్రయత్నం ఆపకండి. కృషి చేస్తే ఏదీ అసాధ్యం కాదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీఎస్ ప్రధానోపాధ్యాయులు సుజాత, నాంచారిపల్లి గ్రామ పంచాయతీ సెక్రెటరీ పద్మ, నాంచారిపల్లి గ్రామ యువజన



నాయకులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# టీబీ ముక్తి భారత్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు

**-డాక్టర్.అఫీజా ఆధ్వర్యం లో**

మేకార్తి దినపత్రిక అక్టోబర్ 23
ముస్తాబాద్



పోతుగల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ముస్తాబాద్ మండల వైద్యాధికారిణి డాక్టర్ అఫీజ ఆధ్వర్యంలో గురువారం రోజున టీబి ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీబీ యూనిట్ గంభీరావుపేట క్లస్టర్ 60 మంది టీబీ వ్యాధి బాధితులకు ఫుడ్ బాస్కెట్ పంపిణీ చేశారు . టిబి ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా టిబి వ్యాధి గ్రస్తులను దత్తత తీసుకొనట కొరకు సిరిసిల్ల జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని డా .రజిత పిలుపు మేరకు , పీపుల్స్ హాస్పిటల్ ముస్తాబాద్, డా . శంకర్ 60 మంది క్షయ వ్యాధి గ్రస్తులను న్యూట్రీషన్ ఫుడ్ కొరకు 6 నెలలు పాటు దత్తత తీసుకున్నారు. ఇందులో ప్రతి నెల 600/- విలువ గల బియ్యం, పప్పు, నూనె, పల్లి, గ్రుడ్లు , ప్రోటీన్ పౌడర్ లాంటివి ఇవ్వనున్నట్లు డా . అఫీజ తెలిపారు . ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారని డా .రజిత. టీబి P.O. Dr .n“Ôá, Dr సంపత్, ఐతీ. రామకృష్ణ, టీబి యూనిట్ సూపర్వైజర్ మహిపాల్ STS టీబి నోడల్ ప్రసాద్ పాల్గొన్నారు.

# మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవం

**చేర్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బి నల్ల నాగుల శ్వేత వెంకన్న**

చేర్యాల వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో పిఏసిఎస్ ఆధ్వర్యంలో మొక్కజొన్నల కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవం చేయడం జరిగింది. ప్రారంభోత్సవం అనంతరం వారు మాట్లాడుతూ రైతులు ఎవరు కూడా దళారులను నమ్మి మోసపోకుండా వ్యవసాయ యార్డులో ప్రభుత్వ కనీస మద్దతు ధరకు పొందగలరని సూచించారు. ప్రభుత్వ కనీస మద్దతు ధర 2400 రూపాయలుగా నిర్ధారించడం జరిగింది. కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్



చేర్యాల నల్ల నాగుల శ్వేతా వెంకన్న , వైస్ చైర్మన్ జీవన్ రెడ్డి , పిఏసిఎస్ వైస్ చైర్మన్ వెలుగల శ్రీనివాస్ , వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు లక్ష్మీనారాయణ , కృష్ణారెడ్డి , మరియు సుదర్శన్ రెడ్డి , కోళ్ల సాయిలు, రాజి రెడ్డి , మరియు అధికారులు , రైతులు , హమాలీలు , ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# రోడ్లపై ధాన్యం పోయవద్దురాత్రి వేళల్లో వాహనదారులు స్పష్టంగా చూడలేక



-ప్రమాదం జరిగితే బాధ్యత రైతుదే రోడ్డు మీద ధాన్యం
-పోసి ప్రమాదం జరిగితే, సంబంధిత రైతుపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని

మేకార్తి దినపత్రిక అక్టోబర్ 23
సిద్దిపేట్ టౌన్ రిపోర్టర్
రంజిత్ కుమార్

పొన్నాల రైతులకు అవగాహన కల్పించిన ఇన్స్పెక్టర్ విద్యాసాగర్ప్రజల ప్రాణం ముఖ్యం:"ఒకరి నిర్లక్ష్యం మరొకరి ప్రాణాన్ని బలి తీసుకోకూడదు. ఒకరి మరణానికి మనం కారణం కారాదు" అని స్పష్టం చేశారు.వేరే ప్రత్యామ్నాయాలు చూడండి: రైతులు సాధ్యమైనంతవరకు రోడ్లకు అడ్డంగా కాకుండా పక్కన ఉన్న సురక్షిత ప్రదేశాల్లోనే ధాన్యం, మక్కలు ఆరబెట్టాలని సూచించారు.ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరి: ప్రతి పౌరుడు ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనలు పాటిస్తేనే ప్రమాదాలు తగ్గుతాయని, అందరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు.

# అదనపు కలెక్టర్(స్థానిక సంస్థల) గా బాధ్యతలు స్వీకరించిన గరిమా అగ్రవాల్

-ఇంచార్జి కలెక్టర్ గా సైతం
సెలవులో వెళ్లిన కలెక్టర్ ఎం హరిత

మేకార్తి దినపత్రిక అక్టోబర్ 23
సిరిసిల్ల ప్రతినిధి

జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గా గరిమా అగ్రవాల్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ముందుగా జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయానికి అదనపు కలెక్టర్ చేరుకోగా, అదనపు కలెక్టర్ రెవెన్యూ గడ్డం నగేష్ పుష్ప గుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా తన ఛాంబర్లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గా గరిమా అగ్రవాల్ బాధ్యతలు స్వీకరించారు. కలెక్టర్ ఎం హరిత సెలవుపై వెళ్లగా, ఇంచార్జి కలెక్టర్ గా సైతం గరిమా అగ్రవాల్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పలువురు జిల్లా అధికారులు కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి, శు భాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో ఏవో రామ్ రెడ్డి, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# రాజన్న ఆలయంలో ఇంచార్జి కలెక్టర్ పూజలు

-స్వస్తి వాచకంతో స్వాగతం పలికిన అర్చకులు
-లినాగిరెడిఅద్దాల మంటపంలో ఆశీర్వాదం అందజేత

మేకార్తి దినపత్రిక అక్టోబర్ 23
వేములవాడ,

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో ఇంచార్జి కలెక్టర్ గరిమా అగ్రవాల్ ప్రత్యేక పూజలు చేశారు. జిల్లా ఇంచార్జి కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని దర్శించుకునేందుకు వెళ్లగా, ఆలయ అర్చకులు స్వస్తి వాచకంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం నాగిరెడ్డి మండపంలో వారికి అర్చకులు ఆశీర్వచనం అందజేశారు.
ఇంచార్జి కలెక్టర్ దంపతులకు ఆలయ ఏఈవో బ్రహ్మన్నగారి శ్రీనివాస్ స్వామివారి, అమ్మవార్ల శేష వస్త్రాలు, లడ్డూ ప్రసాదం అందజేశారు.
కార్యక్రమంలో తహసీల్దార్ విజయ ప్రకాష్ రావు ఆలయ అధికారులు



# ముస్తాబాద్ మండల కేంద్రంలో నిర్వహించిన నాలుగో మహాసభ కరపత్ర ఆవిష్కరణ




మేకార్తి దినపత్రిక
అక్టోబర్ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఈనెల 29 30 తేదీన నాలుగవ సిఐటియు మహాసభ ఘనవిజయం చేయాలని ముస్తాబాద్ గ్రామంలో కరపత్ర ఆవిష్కరణ చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో అమాలి కార్మికులు భవనిర్మాణ కార్మికులు వివిధ రంగాలలో పనిచేసే కార్మిక సోదరులు సోదరీమణులకు సిఐటియు మూడు సంవత్సరాలకు ఒకసారి జరిపే ఈ మహాసభను కార్మికులకు కర్షకులకు శ్రమజీవులకు అండగా ఉంటూ వారి కోసం ఎన్నో పోరాటాలు చేస్తూ వారికి వేతనాలు పెరిగేందుకు గ్రామపంచాయతీ కార్మికులు ఆశ వర్కర్లు అంగన్వాడీ టీచర్లు ఆయాలు వివిధ రంగాలలో పనిచేసే కార్మికులందరికీ అండగా ఉండేదే సిఐటియు సిఐటియు ఈ నాలుగో మహాసభను ఘనవిజయం చేయాలని ఇందులో భాగంగా జిల్లా నాయకులు ఎగమాటి ఎల్లారెడ్డి భవన నిర్మాణరంగం జిల్లా అధ్యక్షుడు గిస బిక్షపతి రంజాని రాజయ్య అమాలి కార్మికుల అధ్యక్షులు యాదగిరి రమేష్ నరేష్ సునుగురు దేవయ్య మహిపాల్ ఎడ్ల రమేష్ సురేష్ పోశయ్య సత్తయ్య దేవయ్య కార్మిక సోదరులంతా ఇక్కడ పత్ర ఆవిష్కరణ చేయడం జరిగింది

# పదోన్నతులలో మిగిలిపోయిన లెఫ్ట్ ఓవర్ వేకెన్సీ లను భర్తీ చేయాలి

## బిసి టి ఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎల్లమ్మల లక్ష్మణ్ గౌడ్ డిమాండ్



మేకార్తి దినపత్రిక అక్టోబర్ 23
ముస్తాబాద్

బిసిటిఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎల్లమ్మల లక్ష్మణ్ గౌడ్ సిరిసిల్లలో మాట్లాడుతూ పదోన్నతులలో అన్ని సబ్జెక్టుల లో మిగిలిపోయిన లెఫ్ట్ ఓవర్ నాన్ జాయినింగ్ ఖాళీ పోస్టులను అర్హత కలిగిన వారితో వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేస్తున్నాం. ఇట్టి కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు వికుర్తి లక్ష్మీనారాయణ రాష్ట్ర కార్యదర్శి బండారి మల్లేశం జిల్లా అధ్యక్షులు పులి రామ్ గోపాల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇటికాల సుధాకర్ జిల్లా అసోసియేట్ అధ్యక్షులు తాటికొండ కృష్ణ హరి మండల అధ్యక్షులు కాలేరు రాజన్న రాజేశం రాజు శ్రీనివాస్ అంజయ్య తదితరులు పాల్గొన్నారు

# పండించిన ప్రతి ధాన్యపు గింజను ప్రభుత్వం కొనుగోలు

మేకార్తి దినపత్రిక అక్టోబర్
ముస్తాబాద్


ముస్తాబాద్ మండల కేంద్రంలోని తుర్కపల్లి రామలక్షణపల్లి ఆవునూర్ నామాపూర్ గోపాల్ పల్లె రాంరెడ్డి పల్లె చీకోడ్ మద్దికుంట మోహిని కుంట వెంకట్రావుపల్లి మొర్రపూర్ తెర్లుమద్ది గ్రామాలలో వడ్ల కొనుగోలు కేంద్రాలు ప్రారంభంముస్తాబాద్ మండలంలోని పోతుగల్ మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి రాణి నర్సింలు మరియు ముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారుఈ సందర్భంగా వారు మాట్లాడుతూవరి కోతలు పూర్తిస్థాయిలో మొదలుకాకముందే ఏర్పాటు చేస్తున్నందుకు రాష్ట్ర ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి ప్రత్యేక ధన్యవాదాలు అన్నారురైతులారా దళారుల , ప్రతిపక్ష నాయకుల మాటలు నమ్మి వడ్లను మిల్లర్లకు గాని ఇతర దళారులకు అమ్ముకోవద్దు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రతి గింజ కొనుగోలు చేస్తుంది మద్దతు ధర చెల్లిస్తుంది ఎవరు అధైర్య పడవద్దు అని హామీ ఇచ్చారుఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు మండల అధికారులు జిల్లా నాయకులు మండల నాయకులు గ్రామస్థాయి నాయకులు గ్రామ శాఖ అధ్యక్షులు రైతులు మార్కెట్ కమిటీ డైరెక్టర్లు నాయకులు కార్యకర్తలు



# మానేరు వాగుపై మట్టి పనులు ప్రారంభం

మేకార్తి దినపత్రిక అక్టోబర్ 23
గంభీరావుపేట మండల రిపోర్టర్
బోయ లక్ష్మణ్

గంభీరావుపేట లింగన్నపేట గ్రామాల మధ్యలో మానేరు వాగు పై మట్టి పనులు తాత్కాలిక మట్టి రోడ్డు నిర్మాణం చేపట్టారు దీనికి సహకరించిన అధికారులకి మరియు కాంట్రాక్టు కి సిబ్బందికి గంభీరావుపేట ప్రజల పక్షాన కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం అదేవిధంగా కాంట్రాక్టు వారిని ఈ మట్టి రోడ్డు పూర్తి అయిన వెంటనే శాశ్వత నిర్మాణం అతి తొందరలో చేయాలని కోరారు . ప్రజలు తీవ్రం గా ఇబ్బందులు పడుతున్నారు మట్టి రోడ్డు

ఏర్పాటు చేసి స్థానిక ప్రజలు తీవ్రంగా మండల కేంద్రానికి రాకపోకలకు తీవ్ర ఇబ్బంది ఏర్పడింది కాలేజీకి పోవాలన్న విద్యార్థులకు చాలా ఇబ్బందిగా మారింది అన్నారు. తొందరగా రోడ్డు మట్టి పనులు స్పీడ్ గా చేయాలని కోరారు. ఇట్లు

# అపసవ్య దిశలో (రాంగ్ రూట్లో) వాహనాలు నడపొద్దు



-రూల్స్ అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవు
-ఉత్తర మండల ఏసిపి శంకర్ రాజ్

మేకార్తి దినపత్రిక అక్టోబర్ 23
సికింద్రాబాద్,

రూల్స్ ను అతిక్రమిస్తూ అపసవ్య దిశలో (రాంగ్ రూట్) లో వాహనాలు నడిపితే ఉపేక్షించేది లేదని, వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని ఉత్తరమండలి ఏసిపి జి శంకర్ రాజు తెలిపారు. శు క్రవారం ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తిరుమలగిరి ట్రాఫిక్ పిఎస్ లిమిట్స్ లో స్పెషల్ డ్రైవ్ రాంగ్ రూట్, సెల్ఫోన్ డ్రైవింగ్, త్రిబుల్ రైడింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ డ్రైవ్ లో భాగంగా 149 సెల్ ఫోన్ డ్రైవింగ్ కేసులు బుక్ చేశారు. పట్టుబడిన సెల్ఫోన్ డ్రైవింగ్ వ్యక్తులకు ఉత్తర మండల ఏసిపి శంకర్ రాజ్ కౌన్సిలింగ్ నిర్వహించారు. పట్టుబడ్డ వారికి వారికి వ్యతిరేక దశలో వెళ్తే జరిగే ప్రమాదాలు, సెల్ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం వల్ల జరిగే ప్రమాదాల గురించి వివరంగా తెలియజేశారు. తిరిగి రెండవసారి పట్టుబడి న వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోబడతాయన్నారు. ఈ స్పెషల్ డ్రైవ్ కొనసాగుతుందని తెలియజేశారు. ఈ స్పెషల్ డ్రైవ్ వి. సర్దార్ నాయక్ ఇన్స్పెక్టర్ ట్రాఫిక్ పిఎస్ తిరుమల్ గిరి, పి జాన్ అడిషనల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ తిరుమలగిరి, ఎస్ఐలు మారుతి, యుగంధర్ ఎస్సైలు రెడ్డి నాయక్ ఆధ్వర్యంలో రాంగ్ సైడ్ వస్తూ పట్టుబడ్డ వాహనదారులకు కౌన్సిలింగ్ ఇస్తూ కోర్టుకు హాజరపరిచి జరిమానా విధించడం జరిగింది.

# వేలాది మంది భక్తులతో కిటకిటలాడిన చార్మినార్ శ్రీ భాగ్యలక్ష్మిదేవాలయం



-డ్రై ఫ్రూట్స్ తో భాగ్యలక్ష్మి అమ్మవారికి అలంకారం
-కన్నుల పండువగా భాయి దూజ్
-కొనసాగుతున్నఅమ్మవారి ఖజానా పంపిణీ

మేకార్తి దినపత్రిక అక్టోబర్ 23
హైదరాబాద్

దీపావళి మహోత్సవాలలో భాగంగా చార్మినార్ శ్రీ భాగ్య లక్ష్మి దేవాలయంలో ఆలయ ట్రస్టీ చైర్మన్ శశికళ ఆధ్వర్యంలో గురువారం భాయి దూజ్ పూజ కన్నుల పండువగా జరిగింది. ఈ నెల 18వ తేదీన ధన్తేరాస్ తో ప్రారంభమైన దీపావళి మహోత్సవాలు గురువారం భాయి దూజ్ తో ముగిశాయి. ఈ సందర్భంగా అమ్మవారిని డ్రై ఫ్రూట్స్ తో సుందరంగా అలంకరించారు. ఈ నెల 20వ తేదీ నుంచి చార్మినార్ శ్రీ భాగ్యలక్ష్మి దేవాలయంలో అమ్మవారి ఖజానాను భక్తులకు పంపిణీచేస్తున్నప్పటికీ నేటికీ నాలుగు రోజులు అవుతున్నప్పటికీ చార్మినార్ నుంచి గుల్జార్ హౌజ్ వరకు క్యూలైన్ లో భక్తులు బారులుదీరి ఉన్నారు. వేలాదిమంది భక్తులతో చార్మినార్ పరిసరాలు కిటకిటలాడాయి. ఈ సందర్భంగా చార్మినార్ భాగ్యలక్ష్మి అమ్మవారిని కర్ణాటకకు హల్దిపూర్ చెందిన శ్రీ సంస్థాన్ శాంతాశ్రమం మఠ్ స్వామి శ్రీ వామన శర్మ మహా స్వామి తో పాటు జస్టిస్ మాధవి లత, గ్రేటర్ డిప్యూటి మేయర్ ఎం.శ్రీలత, వీహెచ్పి నేతలు రాఘవరెడ్డి, రవినూతల శశిధర్, కరోడిమాల్, బీజేపీ నేతలు కౌడి మహేందర్, ఆలె భాస్కర్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొని, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# ఓయూ లో కనీస వేతనం 26 వేలు గా అమలు చేయాలీ

-ఓయూ రిజిస్టార్, చీఫ్ వార్డెన్ లకు వినతిపత్రం
-ఓయూ కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) అధ్యక్షులు టి. మహేందర్

మేకార్తి దినపత్రిక అక్టోబర్ 23 హైదరాబాద్



ఉస్మానియా యూనివర్సిటీ లో గత 30 సంవత్సరాలుగా తక్కువ వేతనాలతో పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు కనీస వేతనం 26 వేలు గా అమలు చేయాలని ఉస్మానియా యూనివర్సిటీ కాంట్రాక్ట్,ఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు టీ మహేందర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం ఓయూ రిజిస్టార్ నరేష్ రెడ్డి, చీఫ్ వార్డెన్ జి. శ్రీనివాస్ రావు కి యూనియన్ ఆధ్వర్యంలో మెమోరాండం అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షులు టి.మహేందర్ మాట్లాడుతూ ఉస్మానియా యూనివర్సిటీ లో కార్మికులు దాదాపుగా 30 సంవత్సరాలుగా పనిచేస్తున్న కనీస వేతనం అమలు చెయ్యకపోవడం బాధాకరమని, వెంటనే కనీస వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులకు కనీసం జీతాలు పెంచమని పలుమార్లు కోరినా పెంచటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఔట్ సోర్సిగ్ కార్మికులు దాదాపు 3 సంవత్సరాల నుండి జీతాలు పెంచకపోవటం బాధాకరమన్నారు. జీతాలు పెరగకపోవడం వలన కార్మికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అని అన్నారు. రోజురోజుకి నిత్యావసర సరకుల ధరలు పెరుగుతుంటే, దానికి అనుగుణంగా జీతాలు పెరగాలన్నారు. అలా పెరగకపోవడం వల్ల కార్మికుల జీవితాలు దుర్భరంగా మారుతున్నాయనీ, కుటుంబాలను పోషించుకోవటం బారంగా మారుతుందన్నారు. కార్మికులకు సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని, సుప్రీంకోర్టు ఆదేశాలను పాటించాలనీ డిమాండ్ చేశారు. అధికారులు సానుకూలంగా స్పందించి కాంట్రాక్టర్స్ తో మాట్లాడి పరిష్కారం అయ్యే విధంగా చూస్తామని హమి ఇచ్చారన్నారు. జీతాలు పెంచలేని లేని పక్షంలో కార్మికులందరిని సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి పద్మ,, నాయకులు, శ్రీను నాయక్ , నాగరాజు, నరేష్,యాదమ్మ, పుష్ప, స్వప్న, సుఖణ్య, యాస్మిన్ బేగం, రేణుక, రాణి మధుసూదన్, పరిమేష్ తదితరులు పాల్గొన్నారు.

PRINTED,PUBLISHED & OWNED BY MEKARTHI SRINIVAS, Printed at SUNDAY PRINTING PRESS, H.No. 3-4297, SARASWATHI COMPLEX,SVN COLONY GUNTUR,ANDHRA PRADESH-522006.& Published from H.No. 12-166, RAJIV NAGAR,MUSTABAD, RAJANNA SIRICILLA DISTRICT-505404 TELANAGNA,.
RNI No.TGTEL /25/A2356,Editor : MEKARTHI SRINIVAS, Cell: 9014726022.e-mail: MEKARTHI DINAPATRIKA@gmail.com